8)ఆహిరి

ప|| ఇందులో మొదలికర్త యెవ్వడు లేడుగాబోలు। ముందు కరివరదుడే ముఖ్యుడుగాబోలు ||

చ|| ఆడితిబో బహురూపా లన్ని యోనుల బుట్టి। తోడనే బ్రహ్మాదులనేదొరలెదుటా।
జాడలు మెచ్చాలేరు చాలునన్నవారు లేరు। వేడుక నడవిగాసేవెన్నెలాయ బ్రదుకు ||

చ|| అన్నికర్మములు జేసి ఆటలో బ్రాహ్మణుడనైతి-। నన్ని వేదములనేటి యంగడివీధి।
నన్ను జూచేవారు లేరు నవ్వేటివారు లేరు। వన్నెలసముద్రములో వానలాయ బ్రదుకు ||

చ|| సంసారపు నాటకసాలలో ప్రతిమనైతి। కంసారి శ్రీవేంకటపతిమాయలోన।
యింస లిన్నియు దేరె నిందరు జుట్టములైరి। హంసచేతిపాలునీరునట్లాయ బ్రదుకు ||